ప్రజాశక్తి

ఆదివారం 2 మార్చి 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అన్ని సదుపాయాలున్నా..

మాతా శిశు మరణాలకు కారణాలేంటి ?

వైద్యాధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూటి ప్రశ్న

సమావేశంలో మాట్లాడుతున్న హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అన్ని రకాల సదుపాయాలు, వసతులు, ఆధునిక సాంకేతిక వైద్య పరిజ్ఞానం ఉన్నప్పటికీ మాతా శిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని వైద్యాధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో జిల్లాలోని వివిధ ఆసుపత్రుల పరిధిలో చోటుచేసుకున్న మాతా శిశు మరణాలపై శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఒక్కొక్క ఘటన తాలూకా పూర్వాపరాలను తెలుసుకున్నారు. ఈ నాలుగు నెలల కాలంలో మొత్తం ఎనిమిది దుర్ఘటనలు చోటు చేసుకున్నాయని, అందులో ఐదుగురు తల్లులు, ముగ్గురు పిల్లలు వివిధ అనారోగ్య కారణాలతో మృత్యువాత పడ్డారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పి.జగదీశ్వరరావు వివరించారు. ఆయా రోగుల విషయంలో వైద్యులు పాటించిన నియమాలు, తీసుకున్న చర్యలు, ఇతర అంశాల గురించి కలెక్టర్‌కు నివేదించారు. నాలుగు నెలల కాలంలో మిగతా 2లో..

పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు

పనితీరు మెరుగుపర్చుకోకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని సచివాలయ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. శనివారం విశాలాక్షినగర్ పరిధిలోని దయాళ్‌నగర్ - 1, 2 వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు గంటన్నర సేపు అక్కడే ఉన్న కలెక్టర్ వివిధ అంశాలపై, సేవలపై, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తున్నారా లేదా, వారి కర్తవ్యాలను విధిగా నిర్వర్తిస్తున్నారా లేదా అనే అంశాలపై పరిశీలన చేశారు. హాజరు పట్టీలను, ప్రగతి నివేదికలను సునిశితంగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులకు సకాలంలో పరిష్కారం చూపుతున్నారా, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారా మిగతా 2లో..

బుల్లయ్య కాలేజీలో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాఖలో 41,634, అనకాపల్లిలో 13,145 మంది హాజరు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ/అనకాపల్లి

ఇంటర్ పరీక్షలు శనివారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. విశాఖలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 43,868 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 41,634 మంది (94.90 శాతం) హాజరయ్యారు. 2,052 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విభాగంలో 41,945 మందికిగాను 40,000 (95.36 శాతం) మంది హాజరుకాగా, ఒకేషనల్ విభాగంలో 1,741 మందికిగాను 1,634 (93.85 శాతం) మంది హాజరయ్యారు. జనరల్ విభాగంలో 1,945 మంది, ఒకేషనల్ విభాగంలో 107 మంది పరీక్షకు హాజరు కాలేదు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు మొత్తం 87 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా 15 స్టోరేజ్ పాయింట్లు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను సమకూర్చారు. ఈ నెల 3 సోమవారం నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

అనకాపల్లి జిల్లాలో తొలిరోజు ఇంటర్ పరీక్ష 34 కేంద్రాల్లో జరిగినట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారి సుజాత తెలిపారు. జనరల్ విభాగంలో 11,132 మందికిగాను 10 వేలా 832 మంది హాజరుకాగా 300 మంది ఆబ్సెంట్ అయ్యారు. ఒకేషనల్‌లో 2522 మందికి 2313 మంది హాజరయ్యారు. 210 మంది మిగతా 2లో..

కెజిహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

▶ వార్త 8లో..

బాలికల రక్షణకు ప్రాధాన్యత

▶ వార్త 7లో..

ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు

▶ వార్త 5లో..

మేధావుల బడ్జెట్

టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వైసిపి ప్రభుత్వం ఫ్యాక్షనిస్టుల బడ్జెట్ ప్రవేశపెడితే, కూటమి ప్రభుత్వం మేధావుల బడ్జెట్ ప్రవేశపెట్టిందని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశాఖకు రూ.12 నుంచి 14 వందల కోట్లు కేటాయించారన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా 2025-26 బడ్జెట్ ఉందన్నారు. 2026వ సంవత్సరం చివరికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తవుతుందని తెలిపారు. మాజీ మిగతా 2లో..

మోసపూరిత బడ్జెట్

వైసిపి జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చంద్రబాబు మార్క్ వంచన, మోసానికి ప్రతిబింబంగా ఉందని, ప్రభుత్వంపై ఆధారపడిన పేద బలహీనవర్గాల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ఈ బడ్జెట్ కనిపించడం లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. శనివారం ఉదయం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ అంటే అమరావతే అన్నట్టు అమరావతి అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.6 వేల మిగతా 2లో..

ఎయును మేటిగా నిలుపుతా

విసిగా బాధ్యతల స్వీకరణలో ఆచార్య జిపి.రాజశేఖర్

విసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రాజశేఖర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో మేటిగా నిలపడం, పూర్వవైభవాన్ని సంతరించుకునేలా చేయడం తనముందున్న లక్ష్యాలని ఆచార్య జిపి.రాజశేఖర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. తదుపరి అవినీతికి స్థానం కల్పించబోమంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావు, ప్రిన్సిపాల్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఎయు కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు, ఇతర అధికారులతో అకడమిక్ సెనేట్ మందిరంలో విసి రాజశేఖర్ సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాసంస్థల కన్నా ఎయు ఎంతో పెద్దదని అన్నారు. ఎందరో మహనీయుల కృషి, స్ఫూర్తి ఫలితంగా నేడు యూనివర్సిటీ ఇంతటి ఉన్నత స్థానంలో నిలిచిందని చెప్పారు. అందరి సహకారం, ఆశీస్సులు తనకు కావాలని కోరారు. ప్రభుత్వం తనకు ఈ బాధ్యత అప్పగించిందని, పదవుల కంటే అకడమిక్స్ ఎంతో ప్రధానమని చెప్పారు. ఈ ప్రక్రియలో చాలా సవాళు ఉన్నాయని తెలిపారు. విద్యలో అనేక సంస్కరణలు చోటు చేసుకుంటాయని చెప్పారు. నేడు అధునాతన సాంకేతికతలు విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నాయని, అదే సమయంలో కోర్ సబ్జెక్టులను విస్మరించడం సరికాదని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను కల్పిస్తూ మంచి కరికులం రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలతో సమన్వయం చేస్తూ వనరులు, నిధులు పెంపొందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఎయు శతాబ్ది సంవత్సరంలోకి వెళుతోందని, దీనికి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మాతా శిశు మరణాలకు కారణాలేంటి ?

సంభవించిన మాతా శిశు మరణాలపై కలెక్టర్ స్పందిస్తూ ఆధునిక వసతులు ఉన్నప్పటికీ ఇలా జరగడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడానికి వీల్లేదని నిర్దేశించారు. రోగుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, దానికి తగ్గ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఆధునిక వసతులు కలిగిన ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయని, ఇలాంటి చోట మనుషులను కోల్పోవడం బాధాకరమని, దీనిపై వైద్యాధికారులు, సిబ్బంది పున్ణపరిశీలన చేసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో డిఐఒ లూసీ, డిసిహెచ్ఎస్ శంకర్ ప్రసాద్, డిఎంఒ తులసి, ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ అప్పారావు, కెజిహెచ్, వివిధ ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు

అనే కోణంలో సూక్ష్మ స్థాయి పరిశీలన చేశారు. ప్రభుత్వ నిర్దేశించిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్వహణలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరి లాగిన్ ఓపెన్ చేయించి పెండింగ్‌లో ఉన్న వినతులను పరిశీలించారు. జాబ్ చార్ట్ ఆధారంగా ప్రతి ఒక్కరూ పని చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. తనిఖీలో భాగంగా వివిధ అంశాలపై సచివాలయ ఉద్యోగులు వెనుకబడి ఉండటాన్ని, నిర్లక్ష్య ధోరణిని గుర్తించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ ప్రజలకు సేవలు అందించటంలో ఎందుకు వెనుకబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వీడాలని, సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఆబ్సెంట్ అయ్యారు. మొత్తం మీద 13655 మందికి 13 వేలా 145 మంది హాజరయ్యారు. 510 మంది ఆబ్సెంట్ అయ్యారు.

నక్కపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్, రెసిడెన్షియల్ కళాశాలల్లో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ సువర్ణ రత్నకుమారి తగిన ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

కొత్తకోట : స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి 227 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా ముగ్గురు రాలేదు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా 24 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 306 మంది విద్యార్థులకుగాను 298 మంది హాజరయ్యారు. 8 మంది గైర్హాజరైనట్లు ఆ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పి.సుభాషిణి తెలిపారు. అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాలలో 289 మంది విద్యార్థులకుగాను 282 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏడుగురు గైర్హాజరైనట్లు ఆ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఎన్.రామకృష్ణ తెలిపారు.

భీమునిపట్నం : భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలిరోజు తెలుగు, సంస్కృతం, జనరల్ ఫౌండేషన్ కోర్సుల్లో 548 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 525 మంది హాజరయ్యారు.

రామబాణం కాలేజీ వద్ద ఆందోళన

గాజువాక : చినగంట్యాడలోని రామబాణం కాలేజీ యాజమాన్యం రూమ్ నెంబర్ల కేటాయింపులకు సంబంధించి ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులో అక్షరాలు సరిగా కనిపించలేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. పేపర్ ఆలస్యంగా ఇచ్చారని, బెంచీలు సరిగా లేకపోవడంతో పరీక్ష రాయడానికి ఇబ్బందులు పడ్డామని విద్యార్థులు తెలిపారు. కాలేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆందోళనకు దిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు

ఎయును మేటిగా నిలుపుతా

అవసరమైన ప్రణాళికను రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత విద్యను చదువుకునే దిశగా నడిపించడానికి కషి చేస్తానని అన్నారు. విద్యార్థుల కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో లీడర్‌షిప్ అకాడమీ ఏర్పాటుకు పనిచేస్తానన్నారు. విశ్వవిద్యాలయాన్ని పరిశ్రమలతో అనుసంధానిస్తామని, ఇండస్ట్రియల్ కాంక్లేవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు.

మహిళా జర్నలిస్టులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నవతరానికి స్త్రీ శక్తి నాంది అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సతీమణి శుభోశ్రీ బాగ్చి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మహిళా మీడియా ప్రతినిధుల సత్కార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వానిరి విశిష్ట ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వ మనుగడలో స్త్రీ పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. గౌరవ అతిథిగా హాజరైన సిఐడి ప్రాంతీయ ఉన్నతాధికారి ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో మహిళలు మగవారితో పోటీపడుతూ సత్ఫలితాలను సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సీనియర్ జర్నలిస్ట్, నాగరాజు పట్నాయక్, కార్యక్రమ నిర్వాహకురాలు బికె రామేశ్వరి పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత ఆందోళన బాట

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నేటి యువతను పట్టిపీడిస్తున్న భూతం నిరుద్యోగం అనడంలో ఎలాంటి సందేహమూ లేదు. ఈ సమస్య పరిష్కారానికి పాలకులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. దీంతో విశాఖ నగరంలో యువత ఆందోళన బాట పట్టడం ఇటీవల చూస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ గురించిన స్పష్టత కూడా ఇంతవరకూ ఇవ్వలేదు. గడచిన ఐదేళ్లలో కొత్త పరిశ్రమలు రాకపోవడం, సంస్థల రంగ ప్రవేశం లేకపోవడం, ఐటి కంపెనీలు సైతం విశాఖకు ముఖం చాటేయడంతో చదువుకున్న యువత పెడదారి పట్టిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. నిర్ధిష్టంగా విశాఖ ఉమ్మడి జిల్లాలో గంజాయికి, ఇతర చిల్లర నేరాలకు అలవాటుపడిన వారిలో 40 శాతానికిపైగా యువతే ఉన్నారని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వారం రోజుల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామంటూ హామీలు గుప్పించి పాలన చేపట్టి ఏడాది సమీపిస్తున్నా ఆ దిశగా చంద్రబాబు సర్కారు ఒక్క అడుగూ వేయకపోవడం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. డిఎస్‌సిపై ఏళ్ల తరబడి ఆశలు పెట్టుకున్న యువతను రాష్ట్ర ప్రభుత్వం మోసగించినట్టయింది. తొలి సంతకం ఈ ఫైలుమీద చంద్రబాబు చేసినా ఫలితం లేకపోయింది. 8 నెలలు దాటిపోయినా డిఎస్‌సికి ఉలుకూ పలుకూ లేదు. సుమారు 16 వేల మేర టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు ప్రకటన చేసి తర్వాత 'కూటమి' తుష్ మనిపించింది.

ఉన్న స్టడీ సర్కిల్ మూత

నగరంలోని రుషికొండ వద్ద గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏటా 200 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థినీ విద్యార్థులకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు తర్ఫీదు నివ్వడంలో విశేష కృషి చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం ఈ స్టడీ కేంద్రాన్ని మూసివేయించింది. విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహణలో జరిగే ఈ ప్రక్రియకు బ్రేకులు పడ్డాయి. దీంతో ఏడాది కాలంగా ఇక్కడ ఎలాంటి శిక్షణా ఇవ్వనందున నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ, నిస్పృహలు అలముకుంటున్నాయి. అనేక మంది యువత ఇక్కడ నుంచి ఎపిపిఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాలు పొందిన ఉదంతాలు ఉన్నా దీన్ని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందన్న విమర్శలున్నాయి. విధి విధానాలను వెంటనే తయారు చేసి దీన్ని ఆచరణలో పెట్టాలన్న డిమాండ్ యువత నుంచి వినిపిస్తోంది.

భర్తీ జరగాల్సిన ఖాళీలు లేవా ?

సుమారు 1.40 లక్షల ఉద్యోగ ఖాళీలు రాష్ట్రంలో ఉన్నా వాటి జోలికి ప్రభుత్వం వెళ్లడం లేదు. అరకొర ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తూ వస్తోందన్న విమర్శలు యువత నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై పలుచోట్ల ఆందోళనలు రేగాయి. ముఖ్యంగా విశాఖలో చదువుకున్న యువత రోస్టర్ సవరించాలంటూ తారా స్థాయికి ఈ ఉద్యమాన్ని తీసుకెళ్లింది. ప్రభుత్వం నుంచి సరైన స్పందన కానరాలేదు. తాజాగా రాష్ట్ర బడ్జెట్‌లో యువతకు ఏమాత్రమూ ప్రాధాన్యతనివ్వలేదు. నిరుద్యోగ భృతికి ఎగనామం పెట్టారు. నియోజకవర్గాల వారీగా నిరుద్యోగ యువతను గుర్తించి వారి జాబితాలను తయారు చేసి మరీ భృతి ఇస్తామన్న 'కూటమి' పెద్దల మాటలు నీటి మూటలయ్యాయి.

మేధావుల బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి..) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం బటన్ నొక్కడానికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. విశాఖ మెట్రో ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు అవగాహన లేదని, అందుకే అలా మాట్లాడుతున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్యాలకు ప్రతిబింబం : కె.మల్లికార్జునరావు

ఎంవిపి.కాలనీ : రాష్ట్ర 2025-26 బడ్జెట్ స్వర్ణాంధ్ర లక్ష్యాలను ప్రతిబింబిస్తోందని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య (ఫ్యాప్సీ) అధ్యక్షులు కె.మల్లికార్జునరావు తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి, సాంఘిక సంక్షేమ రంగాలలో సమ్మిళిత వృద్ధికి, పరిశ్రమలకు మరిన్ని కేటాయింపులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి మరిన్ని కేటాయింపులు పెంచడం ద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఫ్యాప్సీ గుర్తిస్తోందని పేర్కొన్నారు. రానున్న కాలంలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రాగలవని, యువతకు సాధికారతతోపాటు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

మోసపూరిత బడ్జెట్

కోట్లు కేటాయించి, రాష్ట్రంలో వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు 9 నెలల పాలనపై ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. అధికారంలోకి రావడం కోసం సూపర్ సిక్స్‌ను వాడుకున్నారేకానీ అమలు చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టు కనిపించడం లేదని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం ఇచ్చేది కాకుండా, రూ.20 వేలు చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గమన్నారు. కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిన నిధులను కూడా సాధించుకోలేని చేతకాని స్థితిలో చంద్రబాబు ఉన్నారన్నారు. గ్రూప్ - 2 నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 31వ వార్డు పరిధి అస్సాం గార్డెన్స్‌లోని శ్రీ నీలమ్మ వేపచెట్టు దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం జరిగింది. దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు ముగిసిన నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 10వ తేదీ నుండి ఈ ఏడాది మార్చి ఒకటి వరకు హుండీలు లెక్కించగా రూ.2 లక్షలా 23 వేలా 85 ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి జివి.రమాబాయి మీడియాకు తెలిపారు.

అక్రమ అరెస్టులకు భయపడం

విశాఖ కలెక్టరేట్ : ప్రజల కోసం న్యాయ పోరాటం చేస్తామని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని వైసిపి విశాఖ దక్షిణ నియోజకవర్గం కో - ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. దక్షిణ నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షురాలు కాకి పద్మ శనివారం ఆశీలుమెట్టలో వాసుపల్లి గణేష్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

BEFORE THE HON'BLE ADDITIONAL JUDGE FAMILY COURT AT: VISAKHAPATNAM
F.C.O.P. 715/2024

Between:
Sri Bora Chinnayya Reddi ...Petitioner
And:
1) Bora Nandini
2) Anjuri Kanakaraju ...Respondents

NOTICE

To,
Respondent No.2:
Anjuri Kanakaraju,
S/o. Suryanarayana,
R/at D.No.4-9-21,
Palikalavari Veedhi, Pedawaltair,
Visakhapatnam-530017.

Please take notice that the above FCOP.715/2024 filed by the petitioner against the respondents seeking divorce with 1st Respondent and the Hon'ble Court was pleased to order notice to Respondent No.2 through this publication and the matter stands posted to **10-03-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **10-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
M/s.T.V. SASTRY & Co.,
N. SURIBABU
Advocates,Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT VISAKHAPATNAM
S.T.C.704/2024

Between:
Sri Padala Girivardhana Rao ...Complainant
And:
Sri Tirumalla Srinivasan ...Accused

NOTICE

To,
Accused:
Sri Tirumalla Srinivasan,
S/o. late Kameswara Rao,
Senior Manager, 2nd Floor,
Life insurance Corporation of India,
LIC Building, RVNL Office,
Tikkana Road,
Visakhapatnam-16.

Please take notice that the above named Complainant filed the above S.T.C.704/2024 for the offence under Section 138 punishable under Section 142 of Negotiable Instruments Act., against you and the same is stands posted to **06-03-2025** for your appearance either in person or through a Pleader on the above said date at **10:30 A.M.**, to answer all material questions failing which Non-bailable warrant will be issued against you.

(By Order of the Hon'ble Court)
SANAPALA BALAKRISHNA,
Advocate
Visakhapatnam,
Cell: 98490 98902.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.A.1022/2024, I.A.444/2023 in O.S.118/2023

Between:
Dadi Rajesh ... Petitioner/Plaintiff
And:
Munupatrula Narendra Kumar & 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-2: Smt. Gosangi Annapurna,
W/o. Satyanarayana, Hindu,
aged about 65 years,
R/at D.No.30-6-37/3/1, Qtr. No.1/1,
II-Town Police Quarters,
Assam Gardens, Dabagardens,
Visakhapatnam.
R-3:Sri Sabbam Velangini Praveen,
S/o. Sabbam Vijay Kumar (late),
Hindu, aged about 36 years,
R/at D.No.34-16-2, Barial Street,
Gnanapuram, Visakhapatnam-04.

Whereas the above named petitioner as filed the above I.A.1022/2024 for set aside the dismissed order dated 22-10-2024 and the matter stands posted to **20-03-2025** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
P. RAMESH BABU,
Advocate
Visakhapatnam, Cell: 7981678401.

మహారాజశ్రీ చోడవరం ఎడిషనల్ జ్యుడిషియల్ 1వ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
M.C.No. 1 / 2024

బిట్వీన్:
కరణం అర్జునమ్మ, భర్త రాజేష్, . . . పిటిషనరు
అండ్:
కరణం రాజేష్, తండ్రి అప్పారావు, . . . రెస్పాండెంటు
టు:
కరణం రాజేష్, తండ్రి అప్పారావు,
సా॥ ఎం.కె.వల్లాపురం గ్రామం,
వి.మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా.

నోటీసు

పైనెంబరులో నీకు నోటీసు అనేకమార్లు పంపించిననూ నోటీసు అందుకోకుండా బుద్ధి పూర్వకంగా తప్పించుకొనుచున్నందున పై నెంబరులో నీకు నోటీసు సర్వీసు నిమిత్తం పై కోర్టు వారు **తే:17-3-2025దీకి** నీ హాజరు నిమిత్తం వాయిదా వేసిరి. అయితే సదరు వాయిదా దినమున నీవు ఖుద్దున గానీ, నీ తరపు న్యాయవాదిగారు ద్వారా గానీ పై కోర్టులో **ఉదయం 10-30 గం॥లకు** హాజరై నీ ఆక్షేపణలు తెల్పవలెను. లేనిచో నీ పరోక్షమందున తీర్మాణించడమగునని యీ నోటీసు మూలంగా నీకు తెలియజేయడమైనది.

M.ESWARA RAO, Advocate,
Asst. Govt. Pleader Chodavaram
Anakapalli Dist-531036
Cell : 9182340366
8897851149
చోడవరం
తే:1-3-2025

ట్రాన్స్‌ఫార్మర్ వెయ్యరూ?

రైతుల వేడుకోలు

ప్రజాశక్తి -పద్మనాభం : పొలంలో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్తది వేయాలని విద్యుత్ శాఖ అధికారులను రైతులు వేడుకుంటున్నారు. మండలంలోని కోరాడ పంచాయతీ గడ్డపేటలోని చింత బంద పొలంలోనూ, పద్మనాభం పంచాయతీ ఇసుకలపాలెంలోని వరకట్టు పొలంలో, తునివలస గ్రామంలో కనకల వారి పొలంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని, వాటి స్థానంలో కొత్తవి ఇవ్వడానికి విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లినా అధికారులు స్పందించట్లేదని గడ్డపేట గ్రామానికి చెందిన గడ్డ ప్రసాదు ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఆగస్టులో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగితే మరో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ వేసి చేతులు దులిపేసుకున్నారని, అది పనిచేయలేదని ఆయన తెలిపారు. దీనిపై మరలా ఫిర్యాదు చేస్తే కొత్తది ఇస్తామంటూనే కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రస్తుతం చోడి, నువ్వు పంట, పలు కమర్షియల్ పంటలను పొలంలో వేసుకున్నామని, వాటికి నీటి కోసం ట్రాన్స్‌ఫార్మర్ అవసరముందని రైతులు గొర్లె అప్పలనాయుడు, గెద్ద ఎర్రినాయుడు, గెద్ద అప్పలనాయుడు,

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

గెద్ద తౌడు తెలిపారు.

ఇసుకలపాలెంలో రబీ వరి, చోడి, మొక్కజొన్న పంటలు వేసుకున్నామని, నీరు అవసరమని రైతులు వాజుగాని సూరప్పుడు, వాజుగాని అప్పలస్వామి, కనకల అప్పలస్వామి, కనకల అప్పన్న తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్లు వెయ్యాలని కోరుతున్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో 'అవంతి' ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థినులను అభినందిస్తున్న శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస : ఆంధ్రా యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచిన ట్లు అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పున్నింటి రామకృష్ణ శనివారం తెలిపారు. బిఎస్‌సిలో నగిరెడ్డి అలేఖ్య 9.83 ఎస్‌జిపిఎ మార్కులతో నగరంలోనే టాపర్‌గా నిలిచినట్లు పేర్కొన్నారు. దొంతల ధనలక్ష్మి 9.40, కొనన చాందిని 9.37, పిట్టా భవాని 9.33, కొల్లి మిత్ర 9.30, జీరు మన్నా 9.27, సరగడ రుచిత 9.23, జీరు సుమ 9.10, కర్రోతు యోగేశ్వరి 9.10, కాగితాల రాము 9.07 మార్కులు సాధించారని తెలిపారు. బి కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పొట్నూరు భవ్య 8.50, తెడ్లపు తేజస్విని 8.50 మార్కులు సాధించారని తెలిపారు. వీరందరినీ కళాశాలలో అవంతి విద్యా సంస్థల డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, ప్రిన్సిపల్ రామకృష్ణ, అధ్యాపకులు నాగరాజు, శ్రీనివాసరావు, రాధిక అభినందించారు.

శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాలలో...

స్థానిక శ్రీకృష్ణా డిగ్రీ కళాశాలకు చెందిన బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్ విద్యార్థినులు నమ్మి హరిప్రియ, ఎన్.తేజేశ్వని 10 ఎస్‌జిపిఎ మార్కులకు గాను 9.70 మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ బి నరసింగరావు తెలిపారు. వీరు కాకుండా 9 పాయింట్లకుపైగా 14 మంది, 8 పాయింట్లకు పైగా 50 మంది సాధించినట్లు వివరించారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. వీరందరినీ కళాశాలలో చైర్మన్ నరసింగరావు, ప్రిన్సిపల్ జె.సతీష్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

గీతం ఐటిబిఐ ప్రాజెక్ట్ ప్రారంభం

ప్రజాశక్తి -మధురవాడ : జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో డిఎస్‌టి-గీతం ఇన్‌క్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ (ఐటిబిఐ) ప్రాజెక్టును ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు (ఎఐ), మెషిన్ లెర్నింగ్ రంగాల్లో పరిశోధన, పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడం ద్వారా విశాఖపట్నంలో బలమైన స్టార్టప్ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టుకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ద్వారా రూ. 4.57 కోట్లు మంజూరయ్యాయి.

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సిఎస్‌ఇ విభాగాధిపతి, గీతం ఐటిబిఐ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ పి.భరణి చంద్ర కుమార్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ఫలితాలు పరిశ్రమలకు ఎంతో ఉపయోగకరంగా ఉండబోతున్నాయని, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సమకూర్చేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును గీతం యూనివర్సిటీకి మంజూరు చేసినందుకు భారత ప్రభుత్వానికి గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ కృతజ్ఞతలు తెలిపారు.

'యోగా, ధ్యానం అవసరం'

ప్రజాశక్తి -తగరపువలస : మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు యోగా, ధ్యానం చేయడం అవసరమని బ్రహ్మకుమారి మంజు చెప్పారు. స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యాన వ్యక్తిత్వం, జీవిత లక్ష్యంలో భాగంగా యోగా, ధ్యానంపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి అంశాన్నీ సానుకూల దృక్పథంతో చూడాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, మేనేజ్మెంట్ విభాగాధిపతి యు.రాము, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూ పార్కులో సింహం కూన మృతి ?

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో ఇటీవల పుట్టిన రెండు సింహం కూనల్లో ఒకటి మృతి చెందినట్లు సమాచారం. 10 రోజుల క్రితం జూ పార్కులో ఉన్న సింహానికి రెండు అరుదైన ఆసియాటిక్ సింహం కూనలు జన్మించాయి. రెండు రోజుల క్రితమే ఒకటి మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో కూనను జూ వైద్యులు సంరక్షిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని జూ అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు.

కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో ఆరిలోవలోని ఒమేగా ఆసుపత్రి ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురికి కేన్సర్ నిర్ధారణ పరీక్షలు, సాధారణ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రేడియేషన్ అంకాలజీ వైద్య నిపుణులు డాక్టర్ దివ్య సౌజన్య, సాధారణ వైద్యులు వంశీ, సిబ్బంది పివికె.కిషోర్, జ్యోతి, ప్రకాష్ సేవలందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంటా నూకరాజు, పాసి నరసింగరావు, కారి అప్పారావు, పిట్టా సురేష్, గొలగాని నరేంద్ర కుమార్, తమ్మిన సూరిబాబు, గండిబోయిన పోలిరాజు పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య బాబూరావు అంత్యక్రియలు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు పరిధి కొత్తపేటకు చెందిన ఎఐటియుసి, సిపిఐ నేత అల్లు బాబూరావు అంత్యక్రియలు చిట్టివలస శ్మశాన వాటికలో శనివారం కుటుంబ సభ్యులు, అభిమానులు, వివిధ కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య నిర్వహించారు. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు, వైసిపి నియోజకవర్గ మాజీ ఇన్చార్జి ముత్తంశెట్టి మహేష్, స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, ఎ.విమల, కె.సత్యనారాయణ, ఎస్‌కె రెహమాన్, పి.చంద్రశేఖర్, ఎం.మన్మధరావు, పడాల రమణ, కొండపు ఈశ్వరరావు, కె.రాంబాబు, ఎం.అప్పలరాజు, ఎమ్‌డి బేగం, సిఐటియు నాయకులు ఎస్.అప్పలనాయుడు, భాగం లక్ష్మి తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో డిపిఒ పర్యటన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో విశాఖపట్నం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు శనివారం చిన్నాపురం, కోరాడ, బిఆర్.తాళ్లవలస గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుంచీ చెత్త సేకరణ, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్వహణ స్వమిత్వసర్వే, సిబ్బంది పనితీరు తదితరాలను పరిశీలించారు. మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శులు, మీనాకుమారి పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎపి గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2025 -26 విద్యా సంవత్సరంలో 5, 6, 7,8 తరగతుల్లో మిగిలిన ఖాళీలు, ఇంటర్, డిగ్రీ తొలి ఏడాదిలో ప్రవేశం నిమిత్తం మార్చి 1న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 31వ తేదీ వరకు ఉంటుందని ఎపి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.జయప్రకాశరావు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - ఆరిలోవ : రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందిన ఘటన శనివారం సాయంత్రం బిఆర్‌టిఎస్ రహదారి దారపాలెం సమీపంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... ఆనందపురంలో నివాసముంటున్న గెద్దం సావిత్రి(62) శనివారం సాయంత్రం బిఆర్‌టిఎస్ రహదారిలో ఎస్ఎస్ఎన్.నగర్‌లోకి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్నారు. అడవివరం నుంచి ముడసర్లోవ వైపు స్పీడుగా వస్తున్న స్కార్పియో కారు సావిత్రిని బలంగా ఢీకొట్టి, సుమారు 100 మీటర్ల వరకు ఈడ్చుకుపోయింది. దీంతో సావిత్రి అక్కడికక్కడే మృతిచెందారు. ఢీకొట్టిన కారు ఆపకుండా యూటర్న్ తీసుకొని తిరిగి అడివివరం వైపు వెళ్లిపోయింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలు సావిత్రి ఎస్ఎస్ఎన్‌నగర్‌లో ఉన్న చెల్లెలు ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సావిత్రికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి -గాజువాక : దుర్గానగర్‌లో అక్రమంగా ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోపాలపట్నం ప్రాంతానికి చెందిన విజయ్ గాంధీ, తెలంగాణకు చెందిన గణేష్ 330 బస్తాల బియ్యాన్ని అక్రమంగా నిలువ చేశారని అధికారులు తెలిపారు. వీరిద్దరిపై గాజువాక పోలీసులకు సివిల్ సప్లై అధికారులు ఫిర్యాదు చేశారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

గాయత్రిలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 6వ వార్డు పరిధి కొమ్మాదిలోని గాయత్రి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్పోర్ట్స్ అండ్ కల్చరల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక సంగీత గాన కోకిల, మెలోడీ క్వీన్ డాక్టర్ పంతుల రమ మాట్లాడుతూ, విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. గాయత్రి కళాశాల విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో పట్టు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రతిభా పురస్కారాలతో పాటు ధ్రువపత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల ఉపాధ్యక్షులు దక్షిణామూర్తి, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్, విద్యార్థుల ప్రతినిధి దిలీప్, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముఖ్య అతిథులు

ఎన్ఎస్ఆర్ఐటిలో సాంకేతిక పరిజ్ఞాన పోటీలు

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం నడిపల్లి సత్యనారాయణరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెక్నిమ్బల్-2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇందిరాగాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ విమెన్ సిఎస్ఇ విభాగాధిపతి ప్రొఫెసర్ రామ్ నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ, యువతలో సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు టెక్నిమ్బల్-2025 కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. విశాఖపట్నంలోని వివిధ కళాశాలల నుంచి 500కుపైగా విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే పలు పోటీలు, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. పేపర్, పోస్టర్ ప్రదర్శనలు, టెక్నికల్ క్విజ్, ఐడియాథాన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, కోడ్ విన్యాసం, టెక్నికల్ ట్రెజర్ హంట్, బ్రిడ్జ్ బస్ట్, స్టార్టప్ ఐడియా మోడలింగ్, 3డి ప్రింటింగ్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శంభు ప్రసాద్, సిఎస్ఇ డాక్టర్ పివిఎస్.రాజు, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎన్.ప్రసాదరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో దళితులకు అన్యాయం

ప్రజాశక్తి-యంత్రాంగం
సీతమ్మధార : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు అన్యాయం జరిగిందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్ ధ్వజమెత్తారు. నగరంలోని రామాటాకీస్ రోడ్డులోని అంబేద్కర్ భవన్‌లో డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యాన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.3.25 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టింది, అందులో జనాభా ప్రాతిపదికన చూస్తే రూ.45 వేల కోట్లు ఎస్‌సిలకు, రూ.22 వేల కోట్లు ఎస్‌టిలకు కేటాయించాలన్నారు. దానికి విరుద్ధంగా ఎస్‌సిలకు రూ.10,900 కోట్లు, ఎస్‌టిలకు రూ.4,307 కోట్లు కేటాయించి దగా చేశారని విమర్శించారు. భూమి కొనుగోలు పథకం, విదేశీ విద్యా పథకం, కులాంతర వివాహాలు ప్రోత్సాహంపై బడ్జెట్ లో ప్రస్తావన లేదన్నారు. ఏపీ స్టడీ సర్కిల్ గత జూన్ నెల నుంచి మూత పడిందని దానికి బడ్జెట్ కేటాయించి వెంటనే ప్రారంభించాలని కోరారు. బడ్జెట్‌ను సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్‌సి కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి దళిత యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజులు, జి.రాంబాబు, జిల్లా నాయకులు మధు, కిషోర్, ప్రసాద్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, దళితుల సంక్షేమానికి భారీ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఎదురు చూస్తే నిరాశే మిగిల్చారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, అట్రాసిటీ బాధితుల నష్టపరిహారం, కులాంతర వివాహం, భూమి కొనుగోలు పథకం వంటి వాటికి కేటాయింపులు ఏవన్నారు. ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి తప్ప హామీలు అమలులో విఫలమవుతున్నారని ఆరోపించారు. దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా ఫేర్‌వెల్

ప్రజాశక్తి -యంత్రాంగం
ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మాజీ చైర్మన్ చందక అప్పలనాయుడును ఉపాధ్యాయులు, కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు చందక సూరిబాబు సన్మానించారు.

డి గ్రేడ్ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
పద్మనాభం : డి గ్రేడ్ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకోవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి పదో తరగతిలో వచ్చిన మార్కులు ఎంతో ఉపయోగకరమని, దాని విలువ భవిష్యత్తులో తెలుస్తుందని చెప్పారు. ఎంఇఒ పి.రమణ, ప్రధానోపాధ్యాయులు బాలామణి, నారాయణమ్మ, నిర్మల పాల్గొన్నారు.

అనంతుని కల్యాణోత్సవాలపై సమావేశం

ప్రజాశక్తి- పద్మనాభం : పద్మనాభంలోని అనంతపద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కుంతి మాధవ స్వామి ఆలయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అనంత పద్మనాభస్వామి కల్యాణోత్సవాలు నిర్వహించడానికి అందరూ సహకరించాలని, అవసరమైన నిధులు సమకూర్చాలని ప్రతిపాదించారు. ఆలయ కమిటీ సభ్యులు కొంతమంది నానాజీ బాబును దేవాదాయ శాఖ నుండి నిధులు సమకూర్చి కొన్ని కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ నెల 6వ తేదీన స్వామి వారి పెళ్లి రాట, ఈ నెల 9 నుండి 15వ తేదీ వరకు కల్యాణోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

సూరారెడ్డికి కేక్ తినిపిస్తున్న కాయల వెంకటరెడ్డి

సూరారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి జన్మదిన వేడుకలు సీతమ్మధారలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాయల సూరారెడ్డి మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థను ప్రోత్సహిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ ఎస్టేట్స్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న దేవన్‌రెడ్డి తదితరులు

విద్యార్థులకు స్టేషనరీ

ప్రజాశక్తి -గాజువాక : చేకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్.హరీష్‌వర్మ ఆధ్వర్యాన కణితి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 230 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, స్కేల్‌ను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గాజువాక నియోజకవర్గం ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, చేకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చేకూరి హరీష్‌వర్మ, వైసిపి 87వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్, గాజువాక బిసి సెల్ ప్రెసిడెంట్ చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, ఆడారి శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సింహాచలం ఈవో బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -గోపాలపట్నం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈవోగా కె.సుబ్బారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సింహగిరికి వచ్చిన ఆయన ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరిస్తూ సంతకాలు చేశారు.

క్రీడలతో ఆరోగ్యం

పోటీల ప్రారంభంలో లక్ష్మి తదితరులు

ప్రజాశక్తి -గాజువాక : క్రీడలతో మనిషికి ఆరోగ్యం లభిస్తుందని ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ అండిబోయిన లక్ష్మి అన్నారు. ఏపి స్టేట్ పవర్ లిఫ్టర్ అసోసియేషన్ ఆధ్వర్యాన పెదగంట్యాడలో సెవెంత్ బెంచ్ ప్రెస్ ఫోర్త్ డెడ్ లిఫ్ట్ స్టేట్ లెవెల్ పోటీలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ, ఈ పోటీలకు సుమారు 200 మంది క్రీడాకారులు వివిధ జిల్లాల నుంచి హాజరైనట్లు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్, మాస్టర్స్ 1, 2, 3 మెన్ అండ్ ఉమెన్ కేటగిరిలో క్రీడాకారులు పోటీ పడతారని చెప్పారు. గెలుపొందిన క్రీడాకారులకు గోల్డ్, సిల్వర్ బ్రాంజ్ మెడల్స్‌తో పాటుగా సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో అందరికన్నా ఎక్కువ బరువులు లిఫ్ట్ చేసి మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారులకు స్ట్రాంగ్ మెన్ టైటిల్‌తో సత్కరిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను నేషనల్ లెవెల్ పోటీలకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందరూ బాగా ఆడి మెడల్స్ గెలుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అప్పారావు, భాస్కరరావు, అనురాధ, పేర్ల సత్యారావు, రాంబాబు, రేష్మ, అప్పారావు, పుల్లయ్య, శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఇండోర్ స్టేడియం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 65వ వార్డు పరిధి వికాస్‌నగర్‌లో నూతనంగా ఆధునీకరించిన రాజీవ్ ఇండోర్ స్టేడియం, ఈత కొలనులను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేడియం చుట్టూ పచ్చదనం కనిపించేలా వివిధ రకాల మొక్కలు, క్రోటన్స్ ఏర్పాటుచేశారు. క్రీడాకారులకు అనువుగా ఉండేలా లోపల సౌకర్యాలు కల్పించారు. వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, మరో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావుతో కలిసి పనులను పరిశీలించి మాట్లాడుతూ, గాజువాక నియోజకవర్గ పరిధిలో క్రీడాకారులకు ఇదొక మణిహారంలా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో అధికారులు ఇక్కడ కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారని చెప్పారు. త్వరలో ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులు మారాలి

ప్రజాశక్తి -పద్మనాభం : వ్యవసాయ పద్ధతులు మార్చినప్పుడే రైతులు ఆర్థికంగా తట్టుకోగలరని పద్మనాభం మండల వ్యవసాయ శాఖాధికారి చలం అన్నారు. మండల కార్యాలయంలో శనివారం మారుటేరు ప్రాంత వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి రైతు పొలాల్లో పంట, పద్ధతి మార్పుపై ప్రత్యేక పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా రైతులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.సహదేవరెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో రైతాంగం వరి, చెరకు పంటల స్థానే మొక్కజొన్న పంట, అపరాలు, పండ్ల తోటల్లో ఉలవలు వేయడం వల్ల మంచి దిగుబడులు, ఆదాయం పొందవచ్చని చెప్పారు. మారుతున్న వ్యవసాయం, వాతావరణ మార్పులు దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలు, ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో వ్యవసాయ విధానాలు, పద్ధతులు, సమగ్ర వ్యవసాయంపై మాట్లాడారు. శాస్త్రవేత్త డాక్టర్ కె.తేజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం నీటి పొదుపు కోసం ఆరుతడి పంటల ద్వారా కూరగాయలు వేయడం వల్ల ఎకరానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు పొందుతున్న రైతులు ఉన్నారని వివరించారు. ఆగ్రో ఫారెస్ట్ విధానం ద్వారా జామాయిల్, సరుగుడు పెంపకం వల్ల ఆదాయం బాగుంటుందని చెప్పారు. వ్యవసాయాధికారి చలం మాట్లాడుతూ, వ్యవసాయం మార్పు అనేది గ్రామాలలో అవసరమని, ముఖ్యంగా రబీలో చిరుధాన్యాలు, నువ్వులు తదితర పంటలను వేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మండల అభ్యుదయ రైతాంగం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెందుర్తి : వేపగుంట నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యాన ఇటీవలే మరణించిన స్వయంవరపు అప్పారావు (బూతవయ్య) కుటుంబానికి రూ.5,000, అరిపాక దేముళ్లకు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అడవివరపు మహేష్ మాట్లాడుతూ, సంఘంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని తెలిపారు. సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లపూడి వినోద్, కార్యదర్శి మల్లువలస రాంబాబు, కోశాధికారి వడ్డాడి సన్యాసిరావు, సభ్యులు పాల్గొన్నారు.

పద్మపూజితలో మెగా సేల్ మేళా ప్రారంభం

పలురకాల బైక్‌లు, కార్ల అమ్మకాలు

మెగా సేల్ మేళాలో ఉంచిన ద్విచక్రవాహనాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : దొండపర్తిలోని పద్మ పూజిత ఆటో ఫైనాన్స్ వీల్స్ మార్ట్ సంస్థ కార్యాలయం ఎదురుగా మెగా ద్విచక్ర వాహనాలు, కార్ల మేళాను శనివారం ప్రారంభించారు. ప్రజలందరికీ తక్కువ ధరతో నాణ్యమైన వాహనాలను అందించడంలో పద్మ పూజిత ఆటో ఫైనాన్స్ ఆదరాభిమానాలు పొందింది. హీరో, హోండా, టివిఎస్, రాయల్ ఎన్‌ఫీల్డ్, యమహా తదితర అన్ని రకాల సెకండ్ హ్యాండ్ వాహనాలు అమ్మకాన్ని సిద్ధంగా ఉంచారు. 2016 నుండి అన్ని రకాల ద్విచక్రవాహన మోడల్స్ తక్కువ ధరలతో అందుబాటులో ఉంచారు. ద్విచక్ర వాహనం అమ్మాలనుకున్న వారికి మార్కెట్ ధర కంటే మంచి ధర కల్పించి వాహనాన్ని కొనుగోలు చేసి, వెంటనే డబ్బులు, పేరు మార్పు సౌకర్యాలు కల్పించారు. పాత వాహనాన్ని అమ్మి కొత్త వాహనం తీసుకునే విధంగా సౌకర్యాలు కల్పించారు. ద్విచక్రవాహనంపై మార్కెట్ ధరపై 70 శాతం లోను పొందే సదుపాయం, తక్కువ డౌన్ పేమెంట్ చెల్లించి సెకండ్ హ్యాండ్ వాహనాలను ఫైనాన్స్‌లో కొనుగోలు చేసే అవకాశం కల్పించారు. కొత్త షోరూం వాహనం కొనుగోలుపై ఫైనాన్స్ సదుపాయాలు వీల్స్ మార్ట్ కొనుగోలుదారులకు టాప్ రిఫైనెన్స్ సదుపాయాలు కల్పించారు. టూ వీలర్ జనరల్ సర్వీస్, మైనర్, మేజర్ రిపేర్లకు టెక్నీషియన్లు అందుబాటులో ఉన్నారు. ద్విచక్రవాహనాలు, కార్లుకు అన్ని రకాల కంపెనీల ఇన్సూరెన్స్‌లు వీల్స్‌మార్ట్ ద్వారా చేస్తున్నారు. ప్రతి ద్విచక్రవాహనం కొనుగోలుదారునికి బెనిఫిట్స్ కల్పించే విధంగా ల్యాప్‌టాప్ బ్యాగు, హెల్మెట్స్, ట్రావెల్ బ్యాగ్‌లు, ప్రతిరోజూ లక్కీ డ్రా ద్వారా రూ.5000 విలువైన బహుమతులు పొందే అవకాశాలు కల్పించారు. ఈ మెగా సేల్ మేళాలో 400 ద్విచక్రవాహనాలు, 50కి పైగా కార్లు ఉంచారు. ఈ మెగా సేల్ మేళా ఈ నెల 4వ తేదీ వరకు ఉంటుంది.

ఏటా మెగా సేల్ మేళా

ప్రతి సంవత్సరమూ మెగా సేల్ మేళా నిర్వహిస్తున్నాం. కొనుగోలుదారులకు అన్ని విధాలా నాణ్యమైన వాహనాలను అందించడంతోపాటు బహుమతులు కూడా అందిస్తున్నాం. సంస్థకు వచ్చిన లాభాలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ అవకాశాన్ని విశాఖ ప్రజలు సద్వినియోగంచేసుకోవాలి.

సాయిబాబా
పద్మ పూజిత వీల్స్ మార్ట్ ప్రతినిధి

మెగా సేల్ మేళాలో ఉంచిన కార్లు

ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు

- 'ఎపిటోరియా'లో విషవాయువుతో కార్మికునికి అస్వస్థత
- ఎవరెక్స్ డ్రగ్స్‌లో రసాయనాలు పడి ఇద్దరికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
- సమగ్ర విచారణ చేసి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

-సిఐటియు నేతల డిమాండ్

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి

క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న సిఐటియు నేత రాము

ప్రజాశక్తి-పరవాడ

పరవాడ ఫార్మసిటీ, అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని ఫార్మా కంపెనీల్లో శనివారం ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పరవాడ ఫార్మాసిటీలో ఎపిటోరియా ఫార్మా యూనిట్ -6లో కాంట్రాక్ట్ కార్మికుడు కె.అప్పలనాయుడు శనివారం ఎండిసిఐ ప్రెస్‌తో క్లాత్ క్లీన్ చేస్తుండగా విష వాయువుల పీల్చడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్పలనాయుడును విశాఖపట్నంలో కిమ్స్ హాస్పిటల్‌కు వైద్య సేవలు నిమిత్తం తరలించారు.

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ సందర్శించి ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏహెచ్‌యు పనిచేయకపోవడం వల్ల ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. సక్రమమైన ఎయిర్ సూట్ కలిగిన మాస్కులు ఇవ్వకపోవడంతో కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పోలీస్ డిపార్ట్మెంట్, పిసిబి అధికారులు సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. కార్మికుడు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని కోరారు.

ఎవరెక్స్ డ్రగ్స్‌లో ఇద్దరికి గాయాలు

అచ్యుతాపురం : అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లోని ఎవరెక్స్ డ్రగ్స్ ఫార్మా పరిశ్రమలో శనివారం రసాయనాలు పడి కార్మికులు ఎస్.రాజేశ్వరరావు, పల్నాటి పెంటయ్యనాయుడు శరీరం తీవ్రంగా కాలిపోయింది. వారిని వైద్య చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పరిశ్రమలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అధికారులు హడావుడి చేయడం, తరువాత పట్టించుకోవడం లేదన్నారు. యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఇప్పటికైనా అధికారులు భద్రత ఆడిట్లు సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు గారియన్

విద్యార్థులు ప్రగతి వైపు నడవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థులు ప్రగతి వైపు నడవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాజీ సివిల్ సర్వీస్ అధికారి కర్నల్ గారియన్ అన్నారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ప్రగతివైపు అడుగులు వేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ గురుకుల పాఠశాలలో ఉంటూ విద్యని అభ్యసించే విద్యార్థులు కేవలం విద్య వల్ల మాత్రమే తమ పేదరికం పోతుందని గ్రహించాలన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో వైద్యునిగా, ఇంజనీరుగా, సివిల్ సర్వీస్ అధికారిగా, రాజకీయవేత్తగా, వ్యాపారవేత్తగా, పారిశ్రామికవేత్తగా, విద్యావేత్తగా, మంచి క్రీడాకారునిగా లక్ష్యాలను నిర్దేశించుకొని నిరంతరం కృషి చేయాలని సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, బిఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల వ్యక్తిత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ వ్యవస్థాపక చైర్మన్ కర్రి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల అభిలాషను ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి, డిప్యూటీ వార్డెన్ రామరాజు, అధ్యాపకులు మహేంద్ర నాథ్ పట్నాయక్, ఘాటిరత్నం, మోతి బాయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-చోడవరం

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యాన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి గూగుల్ మీట్ ద్వారా ప్రారంభించారు. క్విజ్ పోటీల కోఆర్డినేటర్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణమూర్తి ఉదయం 11 గంటలకు ప్రారంభించగా ఆన్లైన్లో 267 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. కళాశాల క్విజ్ కమిటీ ఏడుగురు విద్యార్థులు వివిధ కళాశాల నుంచి బహుమతులు పొందారు. బ్రోచర్‌ను బ్రోచర్ డాక్టర్ కిరణ్ కుమార్, అధ్యాపక బృందం విడుదల చేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సహకారంతో బహుమతులు ప్రదానం చేస్తున్నట్టు ప్రిన్సిపల్ తెలిపారు.

నేడు వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట మండలం నర్సింగబిల్లిలో వున్న శ్రీవెంకటేశ్వరస్వామి 14వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్న సమారాధాన, సాయంత్రం స్వామి వారి విగ్రహాలు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీలో కలెక్టర్

ప్రజాశక్తి-మునగపాక : మునగపాక మెయిన్ రోడ్‌లోని ఎర్ర వెంకయ్య వీధిలో శవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు. వికలాంగురాలు ఆడారి పల్లవికి కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా పింఛను అందజేశారు. పింఛన్ల పంపిణీని పరిశీలించి, పింఛన్లు అందుతున్న తీరుపై లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొదటి రోజే శత శాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి, ఎమ్మార్వో ఆదిమహేశ్వరరావు, ఏవో ప్రసాద్ కుమార్, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, సచివాలయ ఉద్యోగి సింధుజ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

5న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దీక్షలు

మాట్లాడుతున్న సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ అప్పారావు

ప్రజాశక్తి-అనకాపల్లి

రైతు సమస్యలపై కేంద్ర బిజెపి ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 5వ తేదీన జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా అనకాపల్లి జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. కమిటీ సమావేశం రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన శనివారం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో 55 రోజుల పాటు నిరవధిక దీక్ష చేసిన దల్లేవాల్, సంయుక్త కిసాన్ కమిటీ కేంద్ర ప్రభుత్వంతో రెండు దఫాలు చర్చలు జరిపినా మోడీ ప్రభుత్వం దిగి రానందుకు నిరసనగా ఈనెల 5న జిల్లా కేంద్రాల్లోనూ, 10వ తేదీన రాష్ట్ర కేంద్రంలోనూ ఈ నిరాహార దీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్లో చేయాలని, రైతు రుణ విముక్తి కలిగించాలని, కౌలు రైతులకు రక్షణ కల్పించాలని తదితర డిమాండ్లపై కేంద్రం కనీసం స్పందించడం లేదన్నారు. అలాగే గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఫ్యాక్టరీ సక్రమంగా తిరిగేలా చర్యలు చేపట్టాలని, విశాఖ డెయిరీ తగ్గించిన ఆవుపాల ధరను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, నాయకులు గండి నాయనబాబు, కౌలు రైతు సంఘం నాయకులు కె.సదాశివరావు, నగిరెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ దేవస్థానం హుండీ లెక్కింపు

హుండీ లెక్కిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి : సుంకర మెట్టు శ్రీసత్యనారాయణ, శ్రీసూర్యనారాయణ స్వాముల దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి, మాఘమాసం రథసప్తమి సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీలో కానుకలు, రాబడిని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలతో శనివారం లెక్కించారు. ఆలయ చైర్మన్ బొడ్డేడ మురళి, ధర్మకర్తలు భక్తులు సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి మురళి పర్యవేక్షణలో లెక్కించగా రూ.2,35,663 నగదు వచ్చినట్లు వెల్లడించారు. స్వామివారి దర్శనం టికెట్లో ద్వారా రూ.1,30,970, స్వామివారి ప్రసాదం ద్వారా రూ.43,785, స్వామివారి వ్రతాల ద్వారా రూ.54,800, అన్నిటి ద్వా మొత్తం రూ.4,65,218 వచ్చిందని చైర్మన్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పెంటకోట చంద్రరావు, సూరిశెట్టి బల్లమ్మ, శ్రీకాకుళం గణపతి, మారిశెట్టి భాస్కరరావు, తురకలపూడి హేమఈశ్వర్, దొడ్డి భరత్, దేవాలయ ఇన్స్పెక్టర్ మురళి, ప్రధాన అర్చకులు విద్యాసాగర్, అటెండర్ అనపర్తి శంకర్రావు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించి ప్రజలకు భద్రతా భరోసా కల్పించాలని కోరుతూ శనివారం జివిఎమ్‌సి అనకాపల్లి జోనల్ కమిషనర్ బివి.రమణకు సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజు పెరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే పోలీసు, జివిఎంసి అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వినకోట నీలేషగుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మలేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, ఊడా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-యలమంచిలి : పిఠాపురంలో మార్చి 14న జరుగు జనసేన ఆవిర్భావ దినోత్సవానికి పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : హైదరాబాద్ క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి సహకారంతో విశాఖపట్నం క్షత్రియ యూత్ వింగ్ ఆధ్వర్యంలో చోడవరం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్‌ను చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు చేతులమీదుగా శనివారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.పాండురంగారావు, యూత్ వింగ్ సభ్యులు పృథ్వీరాజు, శ్రవణ్ వర్మ, అభివర్మ, కిరణ్ వర్మ, శ్రీవర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందిస్తున్న ఎమ్మెల్యే రాజు

సాల్వియాస్ ఫార్మా పరిశ్రమను తెరిపించాలి

గంగాభవానిని సత్కరిస్తున్న ఎంపిపి, ఎంపిడిఒ తదితరులు

గంగాభవానికి ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-సబ్బవరం : ఎమ్‌పిడిఓ కార్యాలయ అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన సారిపల్లి గంగాభవానిని మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బోకం సూర్య కుమారి, ఎంపిడిం పద్మజ మాట్లాడుతూ గంగాభవాని సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. గంగాభవాని ముగ్గురు కుమార్తెలు మాట్లాడుతూ చిన్నతనం నుంచి నాన్న లేక పోయినా అన్నీ తానై తమను ప్రయోజకులను చేసినట్లు చెప్పారు. అనంతరం గంగాభవానిని ఎమ్‌పిపి, ఎమ్‌పిడిఓ, కార్యాలయం సిబ్బంది, వివిధశాఖల అధికారులు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌ఈసిఎస్ మాజీ డైరెక్టర్ బోకం రామునాయుడు, బోను గంగునాయుడు, ఎమ్‌ఈఓలు ఎస్ లక్ష్మణరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

శోభారాణికి నివాళి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం అంబేద్కర్ నగర్‌లో గౌరీ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్, నూకాంబిక అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ కంటపల్లి శోభారాణి పెద్దకర్మ కార్యక్రమం శనివారం జరిగింది. ఇందులో వైసిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మలసాల కుమార్ రాజా, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, నూకాంబికా దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, 80వ వార్డు ఇంచార్జ్ కెఎం.నాయుడు, బుద్ద నర్సింగరాజు, మారిశెట్టి శ్రీను, గైపూరి రాజు, వివి సంతోష్, కనుబుద్ది శంకర్, కిట్టు, డేని, శోభారాణి అల్లుడు, లాయర్ దండా నర్సింగరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-దేవరాపల్లి : ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, ఆవశ్యకతపై వెలుగు, వ్యవసాయ సిబ్బందికి ఎంపీడీవో సువర్ణరాజు, ఏవో ఎల్‌వై.కాంతమ్మ, ఏపీఎం ఎస్.ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై మండలంలోని రైతులందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. క్రిమిసంహారక మందులు వాడటం తగ్గించి, గ్రామాల్లో ఉండే సహజ వనరులను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు, మంచి ఆరోగ్యకరమైన పంట దిగుబడులు పొందవచ్చని చెప్పారు. మండలంలోని ఒక గ్రామాన్ని ఎంచుకొని పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ఉద్యోగావకాశాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్టుమెంటు యూనివర్సల్ సంపో జనరల్ ఇన్సూరెన్సు, ఇన్సురెన్సు ఉద్యోగ అవకాశాలపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ గురించి ఎన్ఎస్ఈ ట్రైనర్ ఎం.శ్రీను విద్యార్థులకు తెలియజేశారు. ఏరియా సేల్స్ మేనేజర్ బి.వెంకటేష్ మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ బి.శంకర్, డాక్టర్ ఎస్.సత్యనారాయణ, బి.లక్ష్మి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సిఐటియు ఆధ్వర్యంలో కంపెనీ ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లోని సాల్వియాస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు శనివారం గేటు వద్ద ఆందోళన చేపట్టారు. తమ సమస్యలపై పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము, మండల కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమను అర్ధాంతరంగా మూసివేయడంతో 60 మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన మూడు నెలలు బకాయి జీతాలు, చట్ట ప్రకారం రావలసిన అన్ని బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, లేబర్ అధికారులు స్పందించి పరిశ్రమను తెరిపించి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, నాగేషు, హరి, కార్మికులు పాల్గొన్నారు.

సాల్వియాస్ కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్లాస్టిక్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

20 మంది వ్యాపారులకు అధికారుల హెచ్చరికలు

పండ్లు దుకాణం వద్ద తనిఖీలు చేస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-యలమంచిలి

యలమమంచిలి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించే చర్యల్లో భాగంగా శనివారం మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లతో సరుకులు అమ్ముతున్న సుమారు 20 మందిపై మున్సిపల్ అధికార్లు దాడులు చేశారు. ప్లాస్టిక్ రైడింగ్ డ్రైవ్‌లో దొరికిన వ్యాపారులందరికీ వార్నింగ్ ఇచ్చి ఒదిలేసినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివారరావు తెలిపారు. ఆదివారం నుండి ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. దీంతో ఇప్పటికే ప్లాస్టిక్ కవర్లకు అలవాటు పడిన హోటళ్లు, పళ్లు, కూరగాయల వ్యాపారులు, వినియోగదారులు, ఇతర వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రజల్లో మార్పు రావాలి : చైర్‌పర్సన్ రమాకుమారి

ప్రకృతితో మనవాళ్లకి అనుబంధం తక్కువని, యుఎస్‌లో ప్రకృతికి దగ్గరగా బతకడానికి ప్రయత్నిస్తారని మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ సంచుల్లో టీ, కాఫీలు ఆఫీసులకు సరఫరా జరుగుతోందని, ఈ తీరు మారాలని సూచించారు. అందుకే మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ నిషేధంపై గట్టి నిఘా పెట్టినట్లు చెప్పారు. ప్రధానంగా ప్రజల్లో మార్పు రావాలన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యాన మహిళా వారోత్సవాలు

కె.కోటపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు, ఐసిడిఎస్ సిబ్బంది

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వారం రోజులు పాటు జరిగే కార్యక్రమంలో తొలి రోజు రేగుపాలెం ఉన్నత పాఠశాలలో యలమంచిలి సిడిపిఓ ఇందిరాదేవి పాల్గొని మహిళా సాధికత గురించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణేశ్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్‌వైజర్ సుహాసిని, అంగన్వాడీ కార్యకర్తలు, హైస్కూలు విద్యార్థినులు, సచివాలయ మహిళా పోలీసు పరమేశ్వరి పాల్గొన్నారు.

కె.కోటపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఎనిమిది రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వి మంగతాయారు తెలిపారు. శనివారం ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. స్థానిక హైస్కూల్ బాలికలతో సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం పద్మావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, కళ్యాణి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గొలుగొండ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని జోగుంపేట గ్రామంలో విద్యార్థినిచే శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శ్రీ గౌరీ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారన్నారు. విద్యార్థినిలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సరోజినీ, అంగన్వాడి సూపర్వైజర్ సత్యశ్రీ, సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనందపురం : మహిళా దినోత్సవ వార్షికోత్సవంలో భాగంగా ఆనందపురం మండలం వేములవలస పంచాయతీలో ఐసిడిఎస్ ఆధ్వర్యాన పిల్లలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బేటి బచావో బేటి పడావో, పెళ్లికి ఎందుకు తొందర చదువుకే ముందర, బాలిక చదువు ఇంటికి వెలుగు, బాల్య వివాహాలు అరికట్టాలి, అంటూ నినాదాలతో ర్యాలీ చేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పివివి.రత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.కాసులమ్మ, పద్మ, రమణమ్మ పాల్గొన్నారు.

గొలుగొండ మండలం జోగుంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

క్వారీ, క్రషర్స్ యజమానులు చర్చలకు రావాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

క్వారీ, క్రషర్స్ యజమానులు కార్మిక శాఖ అధికారుల సమక్షంలో చర్చలకు రావాలని క్వారీ కార్మిక సంఘం నాయకులు కోన మోహనరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి మండలం బవులువాడలోని సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన క్వారీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో మోహనరావు మాట్లాడారు. తమ లాభాలకు కారణమైన కార్మికుల కూలీ రేట్లు పెంచాల్సిన క్వారీ యజమానులు, వేతన ఒప్పందం కాలం పూర్తయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, 11వ వేతన ఒప్పంద చర్చలకు రాకుండా మొండికేస్తున్నారని తెలిపారు. దీనిపై కార్మిక సంఘం జిల్లా కలెక్టర్కు, ఆర్డీవోకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు, కేంద్ర, రాష్ట్ర లేబర్ అధికారులకు ధర్నాలు చేసి, వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. అయినా యజమానుల నుండి నేటికీ స్పందన లేదన్నారు. విశాఖ రీజనల్ లేబర్ కమిషనర్ నుండి మార్చి 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఇరు వర్గాలు చర్చలకు రావాలని, కార్మిక సంఘానికి, 38 మంది క్వారీ, క్రషర్స్ యజమానులకు నోటీసులు వచ్చాయని తెలిపారు. ఇప్పటికైనా యజమానులు స్పందించి ఆ సమావేశానికి రావాలని కోరారు. లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు సిహెచ్ రమేష్, ఎస్ అప్పలనాయుడు, ఏ అప్పలనాయుడు, జి చిన్నా, విష్ణు, డి జగ్గారావు, సిహెచ్ చిన్నారావు, కే నాయుడు, జి శ్రీను, జి దుర్గాప్పారావు, లింగ, జి రమణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన చేస్తామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ అన్నారు. మండలంలోని మూలపేట గ్రామంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ గిట్టుబాటు కాక కూలీలు పట్టణాలు, నగరాలలో భవన నిర్మాణ కార్మికులుగా మారారని తెలిపారు. వీరికి వైద్యం, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చీర అప్పలరాజు, మారేడి పూడి సత్యనారాయణ, చిన్ని గణేష్, గుమ్మాల నాగేశ్వరరావు, ఉప్పిలి ఆదినారాయణ, తోట సత్తిబాబు, పల్ల నర్సింగరావు, ఉప్పిలి సత్తిబాబు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి అచ్యుతాపురం : మండలంలోని మార్టూరు గ్రామంలో శ్రీనూకాంబిక అమ్మవారి పండగ సందర్భంగా శనివారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన కీర్తిశేషులు గట్ట నారాయణరావు, గుర్రం నాగేశ్వరరావు, కాకి సన్యాసి పైడిరాజుల జ్ఞాపకార్థం కెవిఆర్ బ్యాచ్ ఆర్థిక సహాయంతో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో 5 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.25వేలు, రూ.12వేలు, రూ.8వేలు చొప్పున అందించనున్నట్లు నిర్వాహకులు కేవీ రమణ, కేకేవిఎస్ రాజు తెలిపారు. కార్యక్రమంలో హరిబాబు, కలం త్రిమూర్తులు, బి హనుమంత రాజు, కాకి హరీష్, యాదగిరి, సంతోష్, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి చోడవరం మండలం, అడ్డూరు గ్రామానికి చెందిన సాంబశివ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ అధినేత గొల్లి శ్రీరామ్మూర్తి లక్ష్మి దంపతులు రూ.50,116 విరాళాన్ని ఆలయ కమిటీకి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్ , కోరాడ శ్రీనివాసరావు, చింతల శ్రీను, ముర్రి కనకరాజు పాల్గొన్నారు.

బాలికల రక్షణకు ప్రాధాన్యత

- పలుచోట్ల ఓపెన్ హౌస్

గొలుగొండలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-కోటవురట్ల:ఏపీ ప్రభుత్వం మహిళలు, బాలికల రక్షణ పట్ల అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు స్థానిక ఎస్సై రమేష్ తెలిపారు. శనివారం కస్తూర్బా పాఠశాల బాలికలకు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు.

గొలుగొండ:మహిళా చట్టాలపై విద్యార్థినీలకు అందరికీ అవగాహన ఉండాలని కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు అన్నారు. మండలంలో కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహిళలకు ఉన్న ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించారు. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు తమని తాము రక్షించుకునే మార్గాలను విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ విధులను వివరించారు. అనంతరం డాగ్ విన్యాసాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా డాగ్ హ్యాండెలర్స్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పోలీస్ డాగ్స్ పాటించడం విశేషంగా ఆకట్టుకుంది. నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ ఎస్సైలు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : ఉమెన్ సేఫ్టీ వీక్ ప్రోగ్రాంలో భాగంగా బుచ్చయ్యపేట పోలీసు స్టేషన్ లో దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుచ్చయ్యపేట జాజిమొగ్గాలు స్కూల్ విద్యార్దులకు ఆడపిల్లలు, ు మహిళల సంరక్షణ, అఘాయత్యాలు ఎలా ఎదుర్కోకోవాలి, తీసుకోవాలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పోలీసు, ఫైర్,

బుచ్చయ్యపేటలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

నర్సీపట్నంలో ఆయుధాలపై వివరిస్తున్న పోలీసులు

అంబులెన్స్, సైబర్ క్రైమ్‌కి సంబందించిన ఉచిత నంబర్స్ పై అవగాహన కల్పించారు. స్టేషన్‌లో ఉలాకప్ రూమ్, రిసెప్షన్ రూమ్, ఇన్స్ట్రక్టర్మ్ విధుల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ భాస్కరరావు సిబ్బంది పాల్గొన్నారు.

రోలుగుంట:చట్టాలపై విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు సూచించారు. రోలుగుంట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలా రక్షించుకోవాలనేది విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు, హైస్కూల్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కశింకోట బాలికల హైస్కూల్ విద్యార్థులు ఈ ఓపెన్ హౌస్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎ.స్వామి నాయుడు, ఎస్ఐలు కె.లక్ష్మణరావు, పి.మనోజ్ కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మి

ఘనంగా 'ఇమ్మానుయేల్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-కోటవురట్ల:మాకవరపాలెం మండలంలో ఇమ్మానుయేల్ విద్యాసంస్థల 39 వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల విద్యాసంస్థల అధినేత జీవన్ రాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ రుత్తల లక్ష్మి మాట్లాడుతూ, విలువలతో కూడిన విద్య ఇమ్మానుయేల్‌కి సొంతమన్నారు. క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేరుగా నడుపుతున్న విద్యాసంస్థల అధినేతకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె అన్నారు. సెట్టిపాలెం సర్పంచ్ రామనాయుడు మాట్లాడుతూ, 39 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు కాకుండా జిల్లా వ్యాప్తంగా అందరి ఆదరాభిమానాలు పొందుతున్న విద్యా సంస్థ ఇమ్మానియేల్ అని మండలానికి తలమానికంగా ఈ సంస్థ నిలుస్తుందని కొనియాడారు, అనంతరం పలువురు దివ్యాంగ విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించి వారికి పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తామరం సర్పంచి గొంతిన చెల్లారత్నం హరిబాబు, విద్యా సంస్థల ప్రిన్సిపల్ సుధాకర్ పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాత అప్పారావు

ఆలయ అభివృద్ధికి రూ.25 వేల విరాళం

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి నక్కపల్లికి చెందిన దాత కొల్నాటి అప్పారావు 25 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కమిటీ సభ్యులను కోరారు. అప్పారావును కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వీసం రామకృష్ణ, నవర నూకరాజు శర్మ, ప్రణవ్, కక్కిరాల సురేష్, మేడేటి శంకర్, కోసూరి శ్రీనివాసరావు, గాంధీ పాల్గొన్నారు.

కల్యాణ మండపం అభివృద్ధికి వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి టి.సుబ్బరామరెడ్డి కళ్యాణ మండపాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని పాయకరావుపేట మండలం కేశవరం లో ఉన్న డెక్కన్ కంపెనీ యాజమాన్యం కు శనివారం కళ్యాణ మండపం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న కళ్యాణ మండపంలో వివాహాది, శుభ కార్యక్రమాలు అత్యధికంగా జరుగుతున్నాయని, స్థానిక ప్రజలు కళ్యాణ మండపంలో అత్యధికంగా శుభ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. కంపెనీ యాజమాన్యం కళ్యాణ మండపం అభివృద్ధికి సహాయ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీసం రామకృష్ణ, నవర నూకరాజు శర్మ, ప్రణవ్, కక్కిరాల సురేష్, మేడేటి శంకర్, కోసూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

వ్యవసాయ పంటలపై రైతులకు శిక్షణ

మాట్లాడుడుతున్న శాస్త్రవేత్త

ప్రజాశక్తి -బుచ్చేయపేట: కొండంపూడి లోని కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి రైతు పొలాల్లో పంట, మార్పులపై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి సహదేవ రెడ్డి మాట్లాడుతూ, వరి, చెరకు పంటల స్థానంలో మొక్కజొన్న పంట, అపరాలు అదేవిధంగా పండ్ల తోటల్లో వేయడంతో మంచి దిగుబడులు, ఆదాయం పొందవచ్చు అని తెలియజేశారు.వాతావరణ మార్పులు దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో జిల్లాలో ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయ విధానాలు పద్ధతులు సమగ్ర వ్యవసాయంపై వివరించారు.ప్రధాని శాస్త్రవేత్త డాక్టర్ కె తేజేశ్వర్ రావు మాట్లాడుతూ, ఆరుతడి పంటల ద్వారా ముఖ్యంగా కూరగాయలు వేయడంతో ఎకరానికి రెండు నుంచి మూడు లక్షలు రైతాంగం పొందుతున్నారని తెలిపారు. ఆగ్రో ఫారెస్ట్ విధానం ద్వారా కూడా ముఖ్యంగా జామాయిల్, సరుగుడు పెంపకంతో ఆదాయం బాగుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోర్డినేటర్ డాక్టర్ రాజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి- మాడుగుల:మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు మాట్లాడుతూ, మండలంలో ఏదైనా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని, ఆ గ్రామం లోని రైతులు అందరితోను నూరు శాతం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో వెలుగు ఏపిఎం అప్పలనరసమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసుదేవరావు

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మహిళా పోలీస్‌లకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కోటవురట్ల:పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని సిహెచ్ వైద్యాధికారిణి అనూష సూచించారు.శనివారం వైద్య సిబ్బందితో కలిసి మహిళ పోలీస్ సిబ్బందికి, సచివాలయ మహిళా పోలీసులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు భోజనం వేళల్లో సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోట పిఎస్ఆర్ఎమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను ఇన్‌ఛార్జ్ ఎంపిడివో సీతా రామస్వామి పరిశీలించారు. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయించాలని, మరుగుదొడ్లు ముందు పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వాటితో పాములు వచ్చే అవకాశం ఉందని శుభ్రం చేయించాలని స్థానిక ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావుకు సూచించారు. అనంతరం కొత్తకోట 8లో శనివారం జరుగుతున్న పింఛన్ పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను అందించాలన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

భూ సమస్యలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మూర్తి, గొలుగొండ తహశీల్దార్ పీ.శ్రీనివాసరావు, ఎస్ఐ పీ.రామారావు, ఎంపీడీఓ మేరీరోజ్ భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మూర్తి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రత్యేకాధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల బీమా అందజేత

ప్రజాశక్తి-అరకులోయరూరల్:ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం లబ్దిదారులు నామిని జనం అప్పన్నకు రూ.2 లక్షల నగదు బీమాను శనివారం అరకులోయ ఏపీజీవీబీ బ్రాంచి మేనేజర్ ఎన్ రాజేంద్రప్రసాద్ అందజేశారు.ఇటీవల కాలంలో అరకులోయ మండలం లోతేరు పంచాయితీ శిరసగూడ గ్రామానికి చెందిన జనం డలిమ్మ మృతి చెందింది.ఆమె ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఖాతాదారు కావటంతో ఆ మొత్తం రూ.2లక్షలు ఆమె భర్తకు అందజేశారు. పీఎంజేజేబీవై పథకానికి 436 రూపాయిలు ఏడాదికి చెల్లిస్తే బీమా వర్తిస్తుందన్నారు.

బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి కేటాయింపులేవీ ?

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం నిలువెత్తు మోసం చేసిందని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ ఆరోపించారు. శనివారం యన మాట్లాడుతూ 2014లో ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అని చెప్పి 2014 నుండి 2019 వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా చంద్రబాబు మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతకి 3వేల నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ప్రస్తుత బడ్జెట్లో కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఈ బడ్జెట్ యువతని పూర్తిగా నిరాశపరిచిందన్నారు.

ఆలయంలో నటులు

మోదకొండమ్మను దర్శించుకున్న నటులు

ప్రజాశక్తి- మాడుగుల: మాడుగుల మోదకొండమ్మ అమ్మవారిని (గీత ఎల్.ఎల్.బి) టివి సీరియల్ నటి రిజ్వాన, జబర్దస్త్ కామెడీ యాక్టర్ శాంతి కుమార్ శనివారం ఉదయం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన సినీ నటులకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనాథు మధు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ప్రెసిడెంట్ బినా పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం న్యాయ వాదుల గుమస్తాల సంఘం సమావేశంను శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో ప్రెసిడెంట్‌గా బి.బాపిరాజు, సెక్రటరీగా ఆర్.తిరుపతయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా జీ.తాతాలు, జాయింట్ సెక్రటరీగా కే.నూకరాజు, కోశాధికారిగా వి.రాజబాబు, ఆర్గనైజర్‌గా పి.లక్ష్మణ, గౌరవాధ్యక్షులుగా ఎం.హనుమంతరావు, సభ్యులుగా కేఎన్ఎన్‌కే.రాజులను ఎన్నుకున్నారు.

విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌కు అవార్డు

ప్రజాశక్తి-కోటవురట్ల: మాకవరపాలెం మండలంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బొంతు మాణిక్యాలరావుకు అరుదైన గౌరవం దక్కింది, జాతీయ లైన్మెన్ దినోత్సవం సందర్భంగా ఈనెల 4న ఢిల్లీలో జరిగే జాతీయ ఉత్తమ ప్రతిభ అవార్డును కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా అందుకొనున్నారు. ఆయన నర్సీపట్నం పరిధిలో పలు మండలాల్లో పని చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆయనకు మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ బాలకృష్ణ, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

బొంతు మాణిక్యాలరావు

కెజిహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

-మహిళ కడుపులోని 10 కిలోల కణితి తొలగింపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా సేవలు అందిస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రి గైనకాలజీ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఒక మహిళ కడుపులో ఉన్న 10 కిలోల కణితిని తొలగించారు. వివరాల్లోకి వెళ్తే.. 33 సంవత్సరాల వయస్సుగల ఒక మహిళ గత నెల 7న అవుట్ పేషెంట్ విభాగానికి హాజరయ్యారు. ఆమెకు ఒక సంవత్సరం నుంచి కడుపులో ఒక గడ్డ క్రమేపీ పెరుగుతూ విపరీతమైన నొప్పితో బాధపెడు తోంది. ఆమెను గైనిక్ విభాగంలోని 5వ యూనిట్‌లో అడ్మిట్ చేసి వైద్యులు పూర్తి పరీక్షలు నిర్వహించారు, కడుపు, పెల్విస్‌లకు అల్ట్రాసోనోగ్రఫీ, ఎంఆర్ఐ స్కానింగ్ నిర్వహించగా గర్భాశయంలో 34 వారాల పరిమాణంలో గట్టి గడ్డను (కణితి) గుర్తించారు. గత నెల 18న గైనిక్ విభాగం వైద్యులు, అనస్తేసియా వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి రోగి గర్భాశయంలోని 10 కిలోల కణితిని తొలగించి పేషెంట్‌ను రక్షించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఈ అరుదైన శస్త్రచికిత్సను గైనిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సృజన, డాక్టర్ లీలా మాధురి, డాక్టర్ అనూష, డాక్టర్ నళిని, డాక్టర్ ఎవాంజెలిన్, డాక్టర్ లక్షిత, డాక్టర్ మాధురి, డాక్టర్ హేమలత, డాక్టర్ యోగిత, విజయ నిర్వహించినట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ .పి.శివానంద మీడియాకు తెలిపారు. శనివారం ఆయన గైనిక్ విభాగాన్ని సందర్శించి ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు. ప్రస్తుతం ఆ రోగి ఆరోగ్యవంతంగా ఉన్నారని, రోగితో పాటు రోగి బంధువులు కూడా వైద్యులు అందించిన సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించడంతోపాటు రోగులకు పూర్తిస్థాయిలో భద్రత, మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

శస్త్ర చికిత్స చేసిన వైద్య బృందంతో శివానంద

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్సాహంగా వీడ్కోలు వేడుకలు

గొలుగొండలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద శనివారం విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థుల సంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తును నిర్దేశించుకుని లక్ష్యం కోసం ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యా బుద్ధులు నేర్చుకొని సమాజానికి, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని కోరారు, కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలోని ఏఎల్.పురం హైస్కూల్‌లో శనివారం ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన ఎంఈఓలు సత్యనారాయణ, మూర్తిలు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగభూషణం, స్కూల్ కమిటీ చైర్మన్ లగుడు రాజులునాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటవురట్లలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

భూ సేకరణకు గ్రామసభ

ప్రజాశక్తి- నక్కపల్లి: మండలంలోని పెద తీనార్ల, సిహెచ్ లక్ష్మీపురం గ్రామాల్లో శనివారం తహసిల్దార్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎస్‌డిసి అనిత రెండవ ఫెజ్ భూసేకరణకు గ్రామసభ నిర్వహించారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు మరింత భూమి సేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు 1800 ఎకరాలు సిద్ధం చేశారు. ఇంకా సుమారుగా 1000 ఎకరాల వరకు భూమి కావలసి ఉండడంతో ఇటీవల పెద తీనార్ల రెవిన్యూ పరిధిలో అధికారులు సర్వే చేపట్టారు. గ్రామ రెవెన్యూ పరిధిలో 515 ఎకరాల భూసేకరణకు సంబంధించి గ్రామ సభ నిర్వహించి, గ్రామ ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకున్నారు. భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేస్తామని, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా గ్రామస్తులు తమ అభిప్రాయాలు తెలియపరచవచ్చునని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు ఎం నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌డిసి అనిత

సిహెచ్ లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో భూసేకరణ చేపట్టేందుకు గాను గ్రామసభ నిర్వహించి, ప్రజల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిఐ కుమారస్వామి, నాయకులు కురందాసు నూకరాజు, సింహాచలం, సర్వేయర్ సత్తిబాబు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి

గ్రామస్తులు ఆందోళన

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పివిటిజి గ్రామమైన లింబగుడ గ్రామంలో దండబాడు నుండి లింబగుడ వరకు మంజులైన తారు రోడ్డు పనులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలని గ్రామస్తులు శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 90 లక్షల రూపాయలతో మంజూరైన తారు రోడ్డు పనులు ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రెండు రోజులు మట్టి పనులు చేసి గుత్తేదారుడు మధ్యలో పనులు నిలిపివేశారన్నారు. కాంట్రాక్టర్‌ను పనులు ఎందుకు నిలిపివేశారని అడిగితే ఫారెస్ట్ అధికారులు ఈ రోడ్డుకి ఫారెస్ట్ అనుమతులు లేదని చెప్పడంతో నిలుపుదల చేశామని చెప్పారన్నారు.అభివృద్ధికి దూరంగా ఉన్న పివిటిజీలకు జన్మన్ హౌసింగ్ మంజూరు అయ్యిందని, రోడ్డు సౌకర్యాలు లేక ఐరెన్ , సిమెంట్ , ఇసుక , ఇటుక వివిధ ముడి సరుకులు తెచ్చుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పాంగి రాజు, మదు, రంజిత్, బాబురావు,సింగో,సుంక్ర, సరుబు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -నక్కపల్లి: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకుని, మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నక్కపల్లి, ఎస్.రాయవరం సిఐలు కుమారస్వామి, రామకృష్ణ, ఎస్ఐ సన్నిబాబుల ఆధ్వర్యంలో శనివారం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మహిళా పోలీస్ ఆఫీసర్‌లకు, సచివాలయ మహిళా పోలీసులకు ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

నాటుసారాకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-రోలుగుంట: నాటు సారాకు దూరంగా ఉండాలని నర్సీపట్నం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ కే.సునీల్ కుమార్ సూచించారు. శనివారం నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా రోలుగుంట మండలం కొంతలం గ్రామస్థులకు నాటుసారాతో కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ, నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు. సారాతో జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు.